# చెస్ చాంపియన్ల సృష్టే మా ధ్యేయం

- 'వీరా' చెస్ టోర్నమెంట్ డైరెక్టర్ తేజావత్ వీరన్న, అంతర్జాతీయ రేటెడ్ ప్లేయర్ అండ్ ప్రొఫెషనల్ చెస్ కోచ్ పేదాడ శివకృష్ణ
- ఖమ్మంలో ఘనంగా 4వ రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్
- క్రీడాభిమానులతో కిటకిటలాడిన వేదిక













**ఖమ్మం, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చెస్ క్రీడను గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని 'వీరా' చెస్ టోర్నమెంట్ డైరెక్టర్ తేజావత్ వీరన్న, అంతర్జాతీయ రేటెడ్ ప్లేయర్, ప్రొఫెషనల్ చెస్ కోచ్ పేదాడ శివకృష్ణ స్పష్టం చేశారు. ప్రతిభ కలిగిన ప్రతి క్రీడాకారుడికి సరైన వేదిక, మార్గదర్శకత్వం అందించి చెస్ చాంపియన్లుగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని వారు పేర్కొన్నారు.'వీరా' చెస్ టోర్నమెంట్ సహకారంతో చతురంగ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం ఇల్లందు క్రాస్ రోడ్ సమీపంలోని హరిత గార్డెన్‌లో శనివారం, ఆదివారాల్లో నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ అత్యంత వైభవంగా, క్రమబద్ధంగా జరిగింది. ఈ టోర్నమెంట్‌ను తేజావత్ వీరన్న, పేదాడ శివకృష్ణల నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెస్ కేవలం ఆట మాత్రమే కాకుండా మేధస్సును, క్రమశిక్షణను, నిర్ణయాత్మకతను పెంపొందించే శక్తివంతమైన క్రీడ అని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారిని ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు.టోర్నమెంట్ ప్రారంభానికి ముందు విజయవంతం అవుతుందా అనే చిన్న సందేహం ఉన్నప్పటికీ, నిర్వాహకుల అంచనాలను మించి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు హాజరవడం ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ పోటీల్లో 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొనగా, ఉమ్మడి పది జిల్లాల నుంచి వచ్చిన పోటీదారులతో వేదిక ఉత్సాహంగా మారింది.అంతటి భారీ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనడంతో టోర్నమెంట్ నిర్వహణ సవాలుగా మారినప్పటికీ, పోటీదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేకంగా 600 మందికి భోజన ఏర్పాట్లు చేయడం ద్వారా తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారని పలువురు ప్రశంసించారు.గతంలో చెస్ నేర్చుకోవాలంటే విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఖమ్మం నగరంలోనే అనేక చెస్ కోచింగ్ సెంటర్లు అందుబాటులోకి రావడం హర్షణీయమని తెలిపారు. ఇది ఖమ్మం చెస్ క్రీడ అభివృద్ధికి నిదర్శనమని అన్నారు.ఈ రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో 120 ప్రైజులు, 400 మెడల్స్, 400 సర్టిఫికెట్లు అందజేయడం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచే ప్రయత్నం చేశామని నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రవీంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ రణధీర్ అందించిన సహకారం అమూల్యమని కొనియాడారు.సరైన అవకాశాలు, సరైన మార్గదర్శకత్వం లేక ఎంతోమంది ప్రతిభావంతులు ప్రారంభ దశలోనే ఆగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, అలాంటి వారిని గుర్తించి ముందుకు తీసుకెళ్లడమే 'వీరా' చెస్ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు తల్లిదండ్రులు, మేధావులు, క్రీడాభిమానులు మరింతగా సహకరించాలని వారు కోరారు.ముఖ్య అతిథులుగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రవీంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ రణధీర్, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య నాగరాజు, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, తెలంగాణ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అనూప్ కుమార్, అనూష్ (కరీంనగర్) తదితరులు పాల్గొని విజేతలకు ప్రశంసా పత్రాలు, మెడల్స్, బహుమతులు అందజేశారు.**విజేతల వివరాలు:** ఈ టోర్నమెంట్ సందర్భంగా రాష్ట్రస్థాయి చెస్ ఆటగాళ్లు, కోచ్‌లు, ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పెద్ద సంఖ్యలో చెస్ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నల్లబెల్లం, పటిక, సారాయి విక్రయిస్తే కఠిన చర్యలు

- ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి.జనార్ధనరెడ్డి
- అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటిక, సారాయి పట్టివేత



**పాలేరు, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అక్రమంగా నల్లబెల్లం, పటిక, సారాయి లను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి.జనార్ధనరెడ్డి అన్నారు. అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 4 క్వింటాళ్ల నల్లబెల్లం, 20 కేజీల పటిక, 10లీటర్ల నాటు సారాయిని నేలకొండపల్లి ప్రోహిభిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు శనివారం పట్టుకున్నారు. ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి.జనార్ధనరెడ్డి, ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్ రెడ్డి జనవరి 3న వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం నుండి కోక్యాతండాకి తరలిస్తున్న బెల్లం, పటిక, సారాయిని పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో నాయకన్ గూడెం గ్రామానికి చెందిన వంకాయల జనార్దన్, నాంపల్లి ధనలక్ష్మి, కోక్యాతండా కి చెందిన బానోత్ నరేశ్ లు ఉన్నారు. వీరి నుండి టిఎస్ 04 యుబి 3948 ఆటోని స్వాధీన పరుచుకొని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు ఎస్.రమేష్, ప్రోహిభిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై టి.లత, హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, సిబ్బంది ఎస్.బలరాం, జె.రామారావు, ఎన్.వినీత్, డి.సునీత, పి. శ్రీలక్ష్మి, వి.సంపూర్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల పథకాన్ని సద్వినియోగం చేసుకోండి: బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్



**పాలేరు, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అర్హులైన నిరుపేద మహిళలు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మంజూరైన గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్రం ప్రభుత్వం పేద వర్గాల కుటుంబాల్లో పొగలేని వంటగ్యాస్ కోసం ఉచితంగా ఎల్పిజీ కనెక్షన్ లను అందిస్తుందన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు, యువత, రైతులు, నిరుద్యోగులు, మహిళలు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపి ఓటు శాతం పెరిగిందని,బూత్ ల వారిగా పార్టీ బలం పుంజుకుందని వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కంకణ బద్దులై పని చేయాలని కోరారు.అదే విధంగా త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని సుధాకర్ ధీమా వ్యక్తం చేశారు.

# కరీంనగర్‌లో సిపిఎస్ ఉద్యోగుల యూనియన్ సభ్యత్వ ఉద్యమం...

**కరీంనగర్ టౌన్ జనవరి 04(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీ ఎస్ సి పి ఎస్ ఈ యు) కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో సిపిఎస్ ఉద్యోగుల యూనియన్ సభ్యత్వ ఉద్యమం ఉత్సాహంగా కొనసాగుతోంది. జిల్లా అధ్యక్షులు షేక్ నిసార్ అహ్మద్ నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కుమారి కె. శ్రీ సైని ఉ ఎటివో, ఎల్. మంజుల ఉ ఎస్టివో, ఈ. రంజిత్ కుమార్ ఉ సీనియర్ అకౌంటెంట్, ఆర్. సాయిరామ్ ఉ జూనియర్ అకౌంటెంట్ యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ కోసం ఉద్యోగుల ఐక్యత మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లాలో సిపిఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో యూనియన్‌లో చేరడం ఉద్యమానికి మరింత బలాన్నిస్తోందని పేర్కొన్నారు.



## మానికల క్రిష్ణయ్యకు నివాళు లర్పించిన ఐడిసి చైర్మన్ మువ్వా





**వేంసూర్, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో లచ్చన్న గూడెం గ్రామవాసి మానికల క్రిష్ణయ్య ఇటీవల కాలంలో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## గరుడ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఐడిసి చైర్మన్ మువ్వా








**సత్తుపల్లి, జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పట్టణం లో కొండూరి రామ్ హరీష్ , కొత్తూరు విజయ్ వారిచే నూతనం గా ఏర్పాటు చేయబడిన గరుడ రెస్టారెంట్ ను తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవములో పాల్గొన్న చైర్మన్ మువ్వ వారి వ్యాపార అభివృద్ధిని ఆకాంక్షించినారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, అభిమానులు పాల్గొన్నారు.

## గంగాధర: కోట నరసింహులపల్లి గ్రామ శివారులో వ్యవసాయ మోటార్ల కాపర్ వైర్ దొంగతనం



**గంగాధర జనవరి 4 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం వివరాల్లోకి వెళితే గంగాధర మండలం కోట్ల నర్సింపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాకతీయ కాలువలో రైతులు తమ పొలాలకు సాగునీరు కొరకు కాలువలో అమర్చిన వ్యవసాయ మోటార్ల యొక్క కాపర్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు నిన్న అనగా తేదీ 03/01/2025 రాత్రి సమయంలో దొంగలించినట్టు సమాచారం రాగా ఎస్ఐ వంశీకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలిoచగా 12 మంది రైతులకు సంబంధించిన 12 వ్యవసాయ మోటార్ల యొక్క కాపర్ వైర్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్టు తెలిసింది దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర్ ఎస్సై వంశీకృష్ణ తెలపడం జరిగింది.

